తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 170
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 18-10-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889



2 లో

# తెలంగాణలో అదానీ భారీ పెట్టుబడులు

- 12,400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- ఎం రేవంత్ రెడ్డితో గౌతమ్ అదానీ భేటీ

జయభేరి, దావోస్ :

- తెలంగాణలో భారీ పెట్టుబడులకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్లో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మొత్తం రూ. 12,400 కోట్ల పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అదానీ గ్రూప్ అవగాహన ఒప్పందాలు (MoU) చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ సీఈవో ఆశిష్ రాజ్వంశీ ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు.
- తెలంగాణలో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల సామర్థ్యంతో రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టను ఏర్పాటు చేస్తుంది. దీనికి రూ. 5 వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది.
- చందన్వెల్లిలో అదానీ కొనెక్స్ (Adani ConneX) డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. 100 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రూ. 5 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.
- అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ. 1400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. ఏడాదికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది.
- అదానీ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పార్క్ లో కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలకు అదానీ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రూ. 1,000 కోట్లు పెట్టుబడి పెడుతుంది.



మోదీ చేస్తున్నది రాజకీయం కాదు..
## అది ధర్మనీతి

- శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్

జయభేరి, లక్నో జనవరి 17


ఉత్తరప్రదేశ్లోని అయోధ్య లో కొత్తగా నిర్మించిన రామ మందిరం ప్రారంభోత్సవంపై రాజకీయ వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మత పరమైన అంశాన్ని రాజకీయం చేస్తున్నారంటూ బీజేపీ, ప్రధాని మోదీపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రతిపక్ష నేతల విమర్శలపై శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ స్పందించారు. మోదీ చేస్తున్నది రాజకీయం (రాజనీతి) కాదని, అది ధర్మనీతి (ధర్మ మార్గం) అని అన్నారు. 'రాజనీతి కాదు.. ధర్మనీతి. కొందరు ప్రధాని మోదీ గురించి చులకనగా మాట్లాడుతున్నారు. అయినా నేను ధర్మనీతికి చెందిన వాడిని. నేను చేయాల్సిందల్లా రామ భక్తులకు సేవ చేయడమే. నేను ఓ పూజారిని. నాకు రాజకీయాలతో సంబంధం లేదు' అంటూ వ్యాఖ్యానించారు.ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామ మందిరం) ప్రారంభోత్సవం ఈనెల 22న జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పేరుతో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్రం రాజకీయం చేస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.

## మైండ్ గేమ్ లో మూడు పార్టీలు

జయభేరి, హైదరాబాద్, జనవరి 17:

రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. బీఆర్ ఎస్ ను ఓడించి, రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. కానీ ఆ పార్టీకి మొదటి రోజు నుంచి ప్రభుత్వం కూలిపోతుందనే హెచ్చరికలు వినిపిస్తూనే ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలకు గాలం వేయాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తే, తాను కూడా తగ్గే ప్రసక్తి ఉండదని మీడియా ముఖంగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఏం జరిగినా లోక్ సభ ఎన్నికలు

మిగతా 2 లో







## టార్గెట్.. మజ్లీస్...

జయభేరి, హైదరాబాద్, జనవరి 17:

తక్కువ మెజార్టీతో ఎంఐఎం గెలిచిన స్థానాలపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. అయితే ఇదే క్రమంలో తక్కువ మెజార్టీతో గెలిచిన స్థానాల్లో తమ పార్టీ బలోపేతం కోసం ఎంఐఎం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు తక్కువ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గాల్లోనే మకాం వేశారు అసదుద్దీన్ ఒవైసీ. పాతబస్తీలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సమావేశంతో డైలామాలో పడింది ఎంఐఎం పార్టీ. చాదర్ఘాట్లోని దివాన్ బాంకెట్ హాల్లో ముస్లింల సమస్యలపై తహ్రీక్ ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అందులో ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సమీర్ ఉల్లాహ్, మలక్పేట అసెంబ్లీ

మిగతా 2 లో

## బీఆర్ఎస్కు ఎందుకు ఓటేయాలో చెప్పిన కేటీఆర్




జయభేరి, హైదరాబాద్, జనవరి 17

లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్కు ఎందుకు ఓటు వేయాలో కేటీఆర్ తన సోషల్ మీడియా ఖాతాల్లో మరోసారి ప్రకటించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ టీమ్ కేసీఆర్కు ఎందుకు ఓటు వేయాలి? అంటూ వినూత్న క్యాంపెయినింగ్కు తెర లేపారు. 16, 17వ లోక్సభ గణాంకాలను ఓ సారి పరిశీలిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం అవిశ్రాంతంగా పని చేశాని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విధాలను ప్రశ్నించడం, డిమాండ్ చేయడంలో ఎంత బాగా పని చేశారో తెలుస్తుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. 2024లో కూడా లోక్సభకు తెలంగాణ నుంచి బీఆర్ఎస్ నుంచే ప్రాతినిధ్యం ఉందన్నారు. నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం.. తెలంగాణ దళం.. మనమే.. అంటూ కేటీఆర్

మిగతా 2 లో

## రాముడు అయోధ్యలతో కొత్త 500 నోట్లు




జయభేరి, ముంబై, జనవరి 17

ఈ నెల 22న అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం & శ్రీరాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా, బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) కొత్త 500 రూపాయల నోట్లను విడుదల చేయబోతోందా?. సోషల్ మీడియాలో ఈ విషయం ఇప్పుడు విపరీతంగా చక్కర్లు కొడుతోంది. రూ. 500 నోట్ల కొత్త సిరీస్ను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేస్తుందని సోషల్ మీడియాలో తిరుగుతున్న ఒక పోస్టో ఉంది. కొత్త రూ.500 నోటు చిత్రాన్ని కూడా పోస్ట్ చేశారు. నోటు ముందువైపు.. ధగధగలాడే కిరీటం, ఆభరణాలు ధరించి, చేతిలో విల్లు పట్టుకుని, భుజాన అంబుల పొదితో ఉన్న శ్రీరాముడి బస్ట్ సైజ్ ఫొటో ఉంది. నోటు వెనుకవైపు... అయోధ్య రామాలయం ఫొటో ఉంది. నోటుపై తెల్లగా ఉండే ప్రాంతంలో ఎక్కుపెట్టిన విల్లు ఫొటో ఉంది. ఈ నోటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ప్రస్తుతం చెలామణీలో ఉన్న రూ. 500 నోటు ముందు భాగంలో జాతి పిత మహాత్మాగాంధీ బొమ్మ, వెనుక వైపు ఎర్ర కోట చిత్రాలు ఉన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రూ. 500 నోటుపై... మహాత్ముడి బొమ్మ స్థానంలో శ్రీ రాముడి

మిగతా 2 లో

## హైదరాబాద్ టూ జర్మనీ సర్వీసులు



జయభేరి, హైదరాబాద్, జనవరి 17

శంషాబాద్ (జీఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్కు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ భాగస్వామ్యంతో డైరెక్ట్ ఫ్లైట్స్ ప్రారంభించారు. జనవరి 17న ప్రారంభమైన ఈ విమాన సర్వీస్ హైదరాబాద్ను ప్రపంచంతో అనుసంధానించడానికి ప్రయాణం, వాణిజ్యానికి గ్లోబల్ హబ్ గా మార్చడానికి మరో అడుగు పడింది. వారానికి ఐదు (సోమ, మంగళ, బుధ, గురు, శనివారాలు) LH 753 విమానం హైదరాబాద్ నుంచి 01:55 గంటలకు బయలుదేరి 07:05 గంటలకు జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్ నగరానికి

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

# అదానీ భారీ పెట్టుబడులు

ఈ ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయ సహకారాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానీకి హామీ ఇచ్చారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించిందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆనంద్ అన్నారు. కొత్త పారిశ్రామిక విధానం మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ఉందని, తమకందించిన ప్రోత్సాహంతో తెలంగాణలో అదానీ గ్రూప్ మరింత వేగంగా వృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

**త్వరలో స్కిల్ యూనివర్సిటీ**

ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అత్యంత ప్రాధాన్యాల్లో ఒకటిగా ఎంచుకున్న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై గౌతమ్ అదానీతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. దీంతో యువతీ యువకుల నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని.. పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని సీఎం అన్నారు. తెలంగాణలో తమ పెట్టుబడులతో పాటు స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుకు అదానీ తన సంసిద్ధతను వ్యక్తపరిచారు. త్వరలోనే ఇంటిగ్రేటేడ్ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ స్కిల్లింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తామని అన్నారు. అదానీ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. ఇప్పటికే తెలంగాణలో అనేక సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ప్రపంచంలోని వ్యాపార దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడులకు తెలంగాణ మొట్టమొదటి గమ్యస్థానంగా మారిందని అన్నారు. అదానీ గ్రూప్ తెలంగాణను తమ పెట్టుబడులకు ఎంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్కు ఎందుకు..

ట్వీట్ చేశారు.తెలంగాణ వాయిస్ బీఆర్ఎస్ అని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేటీఆర్ వ్యూహంమనమే తెలంగాణ గళం.. మనమే తెలంగాణ దళం.. మనమే తెలంగాణ బలం' అని బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోకి బలంగా తీసుకెళ్తున్నది. బీఆర్ఎస్సే ఎప్పటికైనా తెలంగాణ కు టార్చ్బేరర్ అని స్పష్టం చేస్తున్నది. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎప్పటికైనా పరిరక్షించేది బీఆర్ఎస్సేనని ఆధారాలతో సహా పార్టీ శ్రేణులకు వివరిస్తున్నది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఎందుకు గెలిపించాలో అన్ని స్థాయిల పార్టీ శ్రేణుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నది. తెలంగాణ ప్రజల పట్ల కాంగ్రెస్, బీజేపీలకు ఏమాత్రం పట్టింపులేదని ఆధారాలతో వివరిస్తున్నది. అందుకు 201419 (16వ లోక్సభ), 20192024 (17వ లోక్సభ) లో రాష్ట్రం నుంచి పార్లమెంట్కు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్సభలో అడిగిన ప్రశ్నలను ప్రజలు ముందు ఉంచుతున్నది. లోక్సభ, రాజ్యసభల్లో కాంగ్రెస్ ఎంపీలు అడిగింది 1,271 ప్రశ్నలేనని, బీజేపీ ఎంపీలు కేవలం 190 ప్రశ్నలే అడిగి చేతులు దులుపుకున్నారని బీఆర్ఎస్ మండిపడుతున్నది. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్రాన్ని నిలదీయడంతో ఉద్యమస్ఫూర్తిని ప్రదర్శించింది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేస్తున్నది.

రెండు సభల్లో బీఆర్ఎస్ 4,754 ప్రశ్నలు అడిగి, కేంద్రాన్ని నిలదీసిన ఉదంతాలను వివరిస్తున్నది.టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా పేరు మార్చడం వల్ల.. తెలంగాణలో పార్టీ బేస్ కోల్పోయిందని మన పార్టీ అనే భావన ప్రజల్లో తగ్గిపోయిందన్న అభిప్రాయంలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అందుకే.. మరోసారి సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించేందుకు .. మన తెలంగాణ మన బీఆర్ఎస్ అనేలా ప్రచారాన్ని.. భావోద్వేగాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు.

**100 రోజుల కోసం ఆగాం..**

లోక్సభ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టిసారించింది. దీనిలో భాగంగా పార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ భవన్లో నాగర్కర్నూల్ సెగ్మెంట్ నేతలతో హరీశ్రావు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు కర్నాటకలో చేతులెత్తేశారు.. తెలంగాణలోనూ గ్యారంటీలను ఎత్తేస్తారు.. అంటూ పేర్కొన్నారు. గ్యారెంటీల అమలు విషయంలో.. ఇంకా 100 రోజులు కాలేదని ఆగుతున్నామని.. లేకపోతే కాంగ్రెస్ను చీల్చి చెండాడే వాళ్లమంటూ హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొన్ని రోజులైతే బీఆర్ఎస్ నేతలు ఇంట్లో కూర్చున్నా.. రండి రండి అని ప్రజలే బయటకు తీసుకువస్తారంటూ పేర్కొన్నారు.. బీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో లేకపోతే తెలంగాణకు నష్టమంటూ వ్యాఖ్యానించారు. విభజన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని.. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ సమస్యలకి పరిష్కారం లభిస్తుందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమయంలో బీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో ఉండాలన్నారు.ఈ సోషల్ మీడియా దుష్ప్రచారాల కాలంలో ప్రభుత్వం మారడానికి ప్రజలకు పనికొచ్చే అంశాలు కూడా ఉండనక్కర్లేదంటూ హరీష్ రావు పేర్కొన్నారు. రాజస్థాన్లో, ఛత్తీస్ఘడ్ లో ఐదేళ్లకే ప్రభుత్వం మారిందని.. ఇట్లా ప్రభుత్వాలు మారడం దేశంలో కొత్తేమి కాదన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాల్లో వరసగా పదేళ్లు పాలించిన సందర్భాలు చాలా అరుదన్నారు. ఐదేళ్లలోపే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుని ఇంటికిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాలే ఈ దేశంలో ఎక్కువన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఏడాదికి మూడున్నర లక్షల కోట్ల రూపాయలు కావాలని.. మన బడ్జెట్ ఎంత..? 2 లక్షల 90 వేల కోట్లు.. అంటూ హరీశ్రావు గుర్తుచేశారు. గ్యారంటీలు అమలు చేస్తే కర్ణాటక ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలుతుందని ఆయన హెచ్చరించారు. సాంప్రదాయ రాజకీయపద్ధతులకు కేసీఆర్ దూరంగా ఉన్నారని.. కొంత అది నష్టం చేసిందన్న భావన కార్యకర్తల్లో ఉందన్నారు.బండి సంజయ్ కాంగ్రెస్ బీజేపీల మైత్రిని బహిరంగంగా ఒప్పుకున్నారంటూ హరీష్రావు పేర్కొన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నిస్తున్నారన్న బండి సంజయ్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన హరీష్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చిన చరిత్ర పలు ప్రాంతీయ పార్టీలను చీల్చిన చరిత్ర బీజేపీదేనన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి కొంతమంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారని పేర్కొన్నారు.

## కొత్త 500 నోట్లు..

చిత్రం, ఎర్రకోట స్థానంలో అయోధ్య రామ మందిరం వచ్చి చేరాయి. కొత్త రూ.500 నోటు సోషల్ మీడియాలో ట్రెండింగ్లో ఉంటే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై ఇంకా స్పందించలేదు. శ్రీరాముడి చిత్రం ఉన్న కొత్త సిరీస్ రూ.500 నోట్లను విడుదల చేయడంపై ఎలాంటి సమాచారాన్ని వెల్లడించలేదు. అయితే, రిజర్వ్ బ్యాంక్ వర్గాలు అనధికారికంగా చెప్పిన సమాచారం ప్రకారం, శ్రీరాముడు, అయోధ్య రామాలయంతో వైరల్ అవుతున్న రూ. 500 నోటు నకిలీది.బ్యాంకింగ్ రంగ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా చెప్పిన ప్రకారం, శ్రీరాముడి బొమ్మతో కూడిన కొత్త సిరీస్ రూ.500 నోట్లను రిజర్వ్ బ్యాంక్ తీసుకురావడం లేదు. రిజర్వ్ బ్యాంక్ దీనిపై ఎలాంటి ప్రకటన కూడా చేయలేదు. కాబట్టి, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కొత్త 500 రూపాయల నోట్లు విడుదల చేస్తారన్నది అబద్ధపు ప్రచారం. అలాంటి నోట్లను రిజర్వ్ బ్యాంక్ ముద్రించలేదు.జాతి పిత మహాత్మాగాంధీ స్థానంలో వేరే చిత్రాలతో కొత్త రూ. 500 నోట్లను ఆర్బీఐ తీసుకొస్తుందని ప్రచారం జరగడం ఇదే మొదటిసారి కాదు. ప్రస్తుత కరెన్సీ లేదా బ్యాంకు నోట్లలో మహాత్మాగాంధీ ఫొటో స్థానంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, మిస్సైల్ మ్యాన్ & మాజీ రాష్ట్రపతి APJ అబ్దుల్ కలాం చిత్రాలను ముద్రించి, కొత్త సిరీస్ నోట్లను చెలామణీలోకి తీసుకురావాలన్న అంశాన్ని RBI పరిశీలిస్తున్నట్లు 2022 జూన్లోనూ సోషల్ మీడియా పోస్టు చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత, అవన్నీ పుకార్లేనని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. మహాత్మాగాంధీ సిరీస్ను మార్చే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని ఆర్బీఐ తెలిపింది.

# డీ ఫేక్ మాయాజాలం రేపుతోంది దుమారం

**నవీన నాగరిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ మానవ జీవన విధానంలో ఆకతాయితనం పూర్తిగా మానవ సంబంధాలను అనుబంధాలను దెబ్బతీసే విధంగా తయారవుతుంది. సమాజంలో ఉన్న గౌరవ మర్యాదలను పూర్తిగా పోగుడుతుంది. డి ఫేక్ మాయాజాలం వల్ల ఎంతోమంది సెలబ్రిటీలు రాజకీయ నాయకులు క్రికెట్ దిగ్గజాలు పూర్తిగా బలైపోతున్నారు.. ఒక్క మన భారత దేశంలోనే కాదు యూకే యూఎస్ తైవాన్ ఇలాంటి దేశాలలో భారీగా డీ ఫేక్ మాయాజాలంతో సైబర్ నేరగాళ్లు లోన్ అప్లు విచ్చలవిడిగా రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు...**




జయభేరి, హైదరాబాద్ :

ఈమధ్య ప్రధాని మోడీ ఫేక్ తో ఆయనను పూర్తిగా గ్రాఫిక్ మాయాజాలంతో ఇటలీ ప్రధాని మెలోడీతో జతకట్టి తయారుచేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు... అంతే కాకుండా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ని కూడా ఇదే కోవాలో రష్మిక నందన్ ఇలా చెప్పుకుంటూ పోతే వారు వీరు కాదు సమాజంలో సెలబ్రిటీలు స్థానంలో ఉన్నవారే కాదు సామాన్యులు సైతం బారిన పడుతున్నారు..

నిజానికి డీ ఫేక్ 2016 చివరి నుంచి 2017 భారత దేశంలో నెమ్మది నెమ్మదిగా డీఫేక్ మాయాజాలం ప్రవేశించింది. ఇది రాను రాను ఆరు సంవత్సరాల లో హాలీవుడ్ బాలీవుడ్ తారల ఫోటోలను తయారు చేస్తూ కొన్ని వెబ్సైట్లు చురుగ్గా పని చేశాయి... కొంతవరకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించిన దాని వెనక గౌరవం మర్యాదలు మానవ సంబంధాలను పూర్తిగా దెబ్బతీసే విధంగా ఉంటున్నాయి.. నిజానికి సెలబ్రిటీలే కాదు సామాన్యులు సైతం డి ఫేక్ బారిన పడుతున్నారు...

ఈ మధ్యకాలంలో మహబూబ్నగర్లోని ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్న విద్యార్థులు వీరిని ఒక ఆకతాయి ప్రేమించాలంటూ మోసం చేస్తూ డీఫేక్ ని తయారు చేసి ఈ న్యూడ్ గా ఫోటోలను చేయడం ద్వారా ఆ ఇద్దరు అమ్మాయిలు మానసికంగా కృంగిపోయి సూసైడ్ చేసుకున్నారు... ఇలాంటి ఘటనలు సంఘటనలు ఎన్నో ఇప్పుడు డీ ఫేక్ ద్వారా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.. సోషల్ మీడియా అంటే ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ అన్ని ఇంటర్నెట్ ను ఉపయోగించి సోషల్ మీడియాలో ప్రధాని మోడీ వాయిస్ను ఇటలీ ప్రధాని మెలోని కలిపి పాట పాడుతున్నట్టు బీచ్ లో ట్రోల్ చేయడం మనమందరం చూసాం... ఒక భారత దేశ ప్రధాని కాదు అమెరికా మాజీ ప్రధాని బరాక్ ఒబామా కూడా అలాగే అదే కోవాలో మాజీ ప్రధాని ట్రంప్ ఇలా చెప్పుకుంటూ పోతే మన దేశమే కాదు ప్రపంచంలోని అన్ని దేశాలు డీ ఫేక్ బారిన పడుతున్నారు..

**ఇంతకీ డీ ఫేక్ అసలు ఉద్దేశం ఏంటి!?**

వాస్తవానికి డి ఫేక్ ఒక మంచి ఉద్దేశంతోనే తీసుకొచ్చింది. డీ ఫేక్ ద్వారా కమ్యూనికేట్ ని క్రియేట్ చేసి సినిమాలో వినోదం కోసం వాడుకోవడం, అలాగే సినిమాలో అగ్రతాలుగా నిలిచిన మహానటులు ఉదాహరణకి ఎన్టీ రామారావు చనిపోయిన డీ ఫేక్ ద్వారా ఆయన పాట పాడుతున్నట్టు డాన్స్ చేస్తున్నట్టు వినోదం కోసం కల్పించి ఎంటర్టైన్మెంట్ ను అందించే విధంగా డీ ఫేక్ ను రూపకల్పన చేశారు...ఇది ఎవరు చేశారు అని మనం ఆలోచిస్తే పెట్టుబడి దారి వ్యవస్థలో ఆయా వ్యక్తులు బిజినెస్ కోసం ఇలాంటి యాప్స్ ను తయారు చేస్తారు కానీ సామాజిక బాధ్యతను అసలు పట్టించుకోరు... అలాగని టెక్నాలజీ నియంత్రణ అనేది కచ్చితంగా ఉండాలి. కానీ డి ఫేక్ నియంత్రణ అది ఎవరి దగ్గర లేదు ఎవరికి వారే నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది.

డి ఫేక్ బారిన పడి ఎంతోమంది మహిళలను మానసికంగా లోపరుచుకునేలా కొంతమంది ఆకతాయిలు వారి ముఖాలను వేరే శరీరానికి అతికించి న్యూడ్ గా చూపించడం ఆ తర్వాత బెదిరించడం ఇలా 95% మన దేశంలో వినోదానికి కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు... ఇలాగే వదిలేస్తే రాను రాను 100% కూడా వచ్చేయడం ఖాయం... డి ఫేక్ ద్వారా అనని మాటను అనిపించేలా చేయడం చెప్పని ముచ్చటను చెప్పినట్టు చేయడం చేయని పనిని చేసినట్టుగా సృష్టించడం, ఇలా డి ఫేక్ మనదేశంలోనే కాకుండా తైవాన్ సింగపూర్ యూకే లలో ఎలా ఉంది అని మనం ఒకసారి ఆలోచిస్తే... ఈ దేశాలలో డీ ఫేక్ సృష్టించిన వారి వీడియోలో వాటర్ మార్క్ పెట్టి ఇది డి ఫేక్ అని అనిపించేలా చూపించేలా టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు. ఎంత కంట్రోల్ చేసిన ఇది నియంత్రణ కాదు. ఎందుకంటే నిత్యం మనం వేడుకలలో ఆనందాల్లో తీసే ఫోటోలను వాట్సప్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ ఆయా మీడియాలలో పోస్ట్ చేస్తుండడం ద్వారా డీ ఫేక్ ను వాడుతూ ఉన్న ఆకతాయిలు వీడియో మెటా డేటాను ఉపయోగించి డి ఫేక్ ను సృష్టిస్తారు... దీని ద్వారా సమాజంలో ఉన్న ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోయి మానసికంగా కృంగిపోయి ప్రాణాలను త్యజి స్తున్నారు..

**డి ఫేక్ ను నియంత్రించడానికి .. take it down... అనే అప్లికేషన్ ని డౌన్లోడ్ చేసుకొని డి ఫేక్ ని డిలీట్ చేయ వచ్చు...**

అంతేకానీ డీఫేక్ నుండి బయట పడడం అంత సులభం కాదు ఎందుకంటే ఇప్పటికీ డీఫెక్స్ సంబంధించిన యాప్లు 150 వరకు ఉన్నాయి రాను రాను ఇవి 1000 డీ ఫేక్ యాప్ లు గా తయారయ్యే అవకాశం లేకపోలేదు... ముఖ్యంగా మహిళలు తగు జాగ్రత్త వహించాలి మనల్ని ఎవరైనా ఫోటో తీస్తున్నారా లేదా అనే విషయాన్ని జ్ఞాపకం పెట్టుకొని నిరంతరం తగు జాగ్రత్తతో మెలగాలి. సంతోష సమయంలో గానీ వేడుకలు గాని ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో అప్లోడ్ చేసే ముందు ఆలోచించాలి...

**అందుకే.... Think...**

**T f for troll....H for help.... I for inspiring... N for necessary... k for kind....**

ఇలా మనం నిర్ణయించుకొని థింక్ చేయడం ద్వారా కొంతైనా సరే మనం ఈ ఫేక్ బారిన నుండి తప్పించుకోవచ్చు.. అలాగే డి ఫేక్ బారిన వేణు వెంటనే సైబరి క్రైమ్ పోలీసులకు కంప్లైంట్ ఇవ్వాలి అలాగే టేక్ ఇట్ డౌన్ అనే ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని అప్లికేషన్ తొలగించాలి... ఇక ముఖ్యంగా డీ ఫేక్ తయారు చేసిన వారిని పట్టుకోవడం చాలా కష్టం కాబట్టి సాధ్యమైనంత వరకు మనకి మనం జాగ్రత్త ను వహిస్తూ డి ఫేక్ నుండి తప్పించుకునే అవకాశం పొందుకోవచ్చు..

ఇక ప్రభుత్వం ఆయా సంస్థలు నిజానికి కేంద్ర హోమ్ శాఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన డిపార్ట్మెంట్ పూర్తిగా సీరియస్ యాక్షన్స్ తీసుకొని ఎలాంటి శిక్షలు వేస్తున్నారో ఆయా మీడియాల ద్వారా ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిగా క్షుణ్ణంగా తెలియజేయాలి... ఫేక్ వీడియోలను చేయడం ద్వారా ఎలాంటి శిక్షలు పడతాయో భయం పుట్టించే లాగున వివిధ మాధ్యమాల ద్వారా క్లియర్ గా చెప్పగలిగినప్పుడు ఫేక్ లను నియంత్రించుకోవచ్చు. అంతేకానీ మెయిన్ చేసేదేదో మేం చేస్తూనే ఉంటాం.దాని బారిన పడ్డ దీని పారిన పడ్డాం సైబర్ నేరస్తుల వలలో చిక్కుకున్నామని లబోదిబో అని మొత్తుకోవడం ముమ్మాటికి అది మన మూర్ఖత్వమే అని తెలుసుకొని మసులుకోవాలి.. అంతేకానీ చాలామంది గృహిణులు సమయం దొరికితే చరవాణిని చేతులు ఉంచుకొని రోజు మొత్తాన్ని గడిపేస్తుంటారు.. అలాంటి గృహిణులే రేపు డి ఫేక్ బారిన పడితే ఇంకేమైనా ఉంటుందా.... అందుకే డీ ఫేక్ భారీన పడకుండా ఎవ్వరికి వారే జాగ్రత్తలు తీసుకుంటే మంచిది....



... కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## టార్గెట్.. మజ్లీస్...

ఇంచార్జ్ షేక్ మహమ్మద్ అక్బర్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీతో పాటు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ను ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు తహ్రీక్ సత్కరించారు. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్లో ఎమ్మెల్యేలు లేనందున నన్ను ఇంచార్జ్ మంత్రిగా ముఖ్యమంత్రి నియమించారన్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని వివరించారు. స్కూల్స్, హాస్పిటల్స్, నీటి సమస్యలు ఏవి ఉన్నా పోటీ చేసిన అభ్యర్థుల దృష్టికి తీసుకురండన్నారు.హైదరాబాద్ ఏఐసీసీ ఇంచార్జ్గా దీపాదాస్ మున్షీ అనుభవం ఉన్న వ్యక్తి వారి నేతృత్వంలో మరింత ముందుకు వెళ్దామని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ లోక్సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజా సమస్యలను ఇంచార్జ్లు ద్వారా తమ దృష్టికి తీసుకురండన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని తెలిపారు. నెల రోజులు కూడా పూర్తి కాకముందే మీ హామీలు ఏమయ్యాయని కొందరు కాంగ్రెస్ను విమర్శిస్తున్నారు. అయితే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎన్ని హామీలు నెరవేర్చారని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. డబుల్ బెడ్రూం ఏమయ్యాయి, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదు. తాము అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు చికిత్స అందిస్తున్నామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## మూడు పార్టీలు

కీలకం. అందకే మైండ్ గేమ్ పాలిటిక్స్ ప్రారంభించారన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణాలో మూడు ప్రధాన పార్టీలకూ లోక్ సభ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బిఆర్ఎస్.. లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకుని, పోయిన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. అందులో భాగంగా కేసీఆర్ కూడా పార్లమెంటుకు పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనతోపాటే కేటీఆర్, హరీశ్ రావు కూడా లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగుతారని తెలుస్తోంది. అగ్రనాయకులు పోటీ చేయడంవల్ల పార్టీ కేడర్ లో నూతనోత్సాహం వస్తుందనీ, పార్టీకి చెందిన మిగిలిన అభ్యర్థులు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారన్నది కేసీఆర్ వ్యూహం. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సత్తా చూపించకపోతే, క్యాడర్ నిరుత్సాహ పడటంతోపాటు కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి దూకే ప్రమాదం లేకపోలేదని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కప్పల తక్కెడలాంటి పార్టీని రేవంత్ తనదైన శైలిలో ఏకతాటిపై రేవంత్ నడిపిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్లినప్పుడల్లా ఉప ముఖ్యమంత్రి భట్టిని వెంటబెట్టుకుని మరీ వెళ్తున్నారు. సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకూ తగిన ప్రాధాన్యమిస్తూ, పార్టీలో అసమ్మతులకూ, అసంతృప్తులకూ చోటివ్వకుండా చూసుకుంటున్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయబోతున్నారు. పార్టీ ఇచ్చిన హామీలను పట్టాలెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించలేకపోతే, పార్టీలో అసమ్మతులు, అలజడులు తప్పకపోవచ్చు. ఈ ప్రమాదాన్ని గ్రహించిన రేవంత్... పార్టీ అధినేత్రి సోనియాగాంధీని తెలంగాణానుంచి పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. దీనికి సోనియా కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు కనబడుతోంది. అదే జరిగితే కాంగ్రెస్ కు ప్లస్ పాయింటేనని చెప్పవచ్చు. క్యాడర్ లోనూ, పార్టీ నాయకుల్లోనూ నూతనోత్సహం వస్తుంది.బీజేపీ కూడా తెలంగాణాలో లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ను తప్పించి ఘోర తప్పిదం చేసిన బీజేపీ, లోక్ సభ ఎన్నికల్లో స్వయంకృతాపరాధాలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్త పడుతోంది. గత లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ, ఈసారి మల్కాజ్ గిరి, జహీరాబాద్ స్థానాలపైనా దృష్టి పెట్టింది. రానున్న లోక్ సభ ఎన్నికలకోసం రాజస్థాన్ కు చెందిన సీనియర్ నేత చంద్రశేఖర్ ను తెలంగాణ రాష్ట్ర బిజేపి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం వెనుక చంద్రశేఖర్ కృషి ఎంతో ఉంది.లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు మైండ్ గేమ్ కు తెరలేపాయి. ప్రత్యర్థుల ఓటు బ్యాంకును కొల్లగొట్టడమే ధ్యేయంగా ఒకదానిని మించి మరొకటి మైండ్ గేమ్ ఆడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారనీ, ఏ క్షణాన్నయినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ కూలుస్తారని సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై విరుచుకుపడటం ద్వారా బీఆర్ఎస్ తమకు దగ్గర చుట్టం కాదని స్పష్టం చేయడమే బండి సంజయ్ లక్ష్యం.

## హైదరాబాద్ టూ జర్మనీ

చేరుకుంటుంది. ఫ్రాంక్ఫర్ట్ నుంచి విమానం LH 752 ఉదయం 10:55 గంటలకు బయలుదేరి రాత్రి 11:55 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇటీవల కాలంలో భారత్ నుంచి ఉత్తర అమెరికాకు నలభై శాతం మంది ప్రయాణికులు యూరోప్ లో విమానాశ్రయాలను రవాణా కేంద్రాలుగా ఎంచుకుంటున్నారు. లుఫ్తాన్సా విమానాల సౌకర్యవంతమైన జర్నీ వీరికి సరిపోతుంది, కనెక్టివిటీ సైతం పెరుగుతుంది. డ్రీమ్ లైనర్ యొక్క నిశ్శబ్ద క్యాబిన్ తగినంత స్థలం, కొత్త లైటింగ్ కాన్సెప్ట్ అండ్ సృజనాత్మక కిటికీలతో మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. డ్రీమ్ లైనర్ లోని ప్రయాణికులు మునుపెన్నడూ లేని విధంగా మెరుగైన ప్రయాణ అనుభవాన్ని ఆస్వాదించవచ్చులుఫ్తాన్సా ఎయిర్లైన్స్ తో ఫ్రాంక్ఫర్ట్ కు కొత్త విమాన సర్వీసులను ప్రారంభించడంపై జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పణికర్ హర్షం వ్యక్తం చేశారు. " ఈ కనెక్టివిటీ ఫ్రాంక్ఫర్ట్ను ట్రాన్సిట్ పాయింట్గా లేదా విశ్రాంతి ప్రయాణాల కోసం సందర్శించే ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుంది. దాంతోపాటు ఫ్రాంక్ఫర్ట్ ద్వారా ఐరోపా, యుఎస్ఎ, కెనడాతో పాటు దక్షిణ అమెరికాలోని చాలా గమ్యస్థానాలను గేట్ వే గా మారుతుందన్నారు. తమ ప్రయాణికులను హైదరాబాద్ నుండి ప్రపంచ గమ్యస్థానాలకు అనుసంధానించడం మా ప్రాధాన్యత అన్నారు. ఆ దిశగా ఇది ఒక ముందడుగు అని, హైదరాబాద్ విమానాశ్రయానికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు.తమ కొత్త హైదరాబాద్ ఫ్రాంక్ఫర్ట్ సర్వీసుతో భారత ప్రయాణికులకు ఐరోపాలోని ప్రధాన నగరాలకు, ఖండంలోని అతిపెద్ద నెట్వర్క్ కనెక్షన్లను అందిస్తున్నామని లుఫ్తాన్సా గ్రూప్ దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ జార్జ్ ఎటియిల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి తాజా సర్వీసుతో భారతదేశానికి తమ ట్రావెల్ కెపాసిటీ 14% పెరిగింది (2019 తో పోలిస్తే) అన్నారు. లుఫ్తాన్సాకు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన మార్కెట్ గా భారత్ మారిందన్నారు.

గత 3 నెలల్లో భారత్ నుంచి ఐరోపాకు 2 కొత్త రూట్లలో సేవల్ని ప్రారంభినట్లు పేర్కొన్నారు. జనవరి 2023 నుంచి అక్టోబర్ మధ్య హైదరాబాద్ నుంచి యూరప్కు దాదాపు 4,00,000 మంది ప్రయాణించారని, అంతకుముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 39 శాతం అధికం. ప్రయాణికుల డిమాండ్ పెరగడం ఈ కొత్త సర్వీసుకు కారణమైంది. 2022లో 6,70,000కు పైగా దరఖాస్తుల సమర్పణతో స్కెంజెన్ వీసా దరఖాస్తులలో భారత్ ప్రపంచ వ్యాప్తంగా 3వ స్థానంలో ఉంది. బోయింగ్, ఎయిర్ బస్ లాంటి దిగ్గజాలకు నిలయమైన ఏరోస్పేస్, డిఫెన్స్ పవర్ హౌస్గా ఎదుగుతున్న హైదరాబాద్ లో వచ్చే ఐదేళ్లలో ప్యాసింజర్ విమానాల ఉత్పత్తి రెట్టింపు కానుంది. 5 లక్షల మందికి పైగా నైపుణ్యం కలిగిన మేధావులను కలిగి ఉన్న గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలకు భారత టెకీలు సీఈవోగా సేవలు అందిస్తున్నారు. సిలికాన్ ను మించిన హైదరాబాద్ సామర్థ్యం వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్ గా, ఫార్మా, లైఫ్ సైన్సెస్ కు దిక్సూచిగా, అంతర్జాతీయ పెట్టుబడులను గణనీయంగా ఆకర్షించింది.

# రాహుల్ యాత్రతో భయపడుతున్న భాజపా..!


**జయభేరి, వరంగల్, జనవరి 17 :**

18వ లోకసభ ది ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఫ్రీ ఫైనల్ గా భావించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో కేంద్రంలో ఉన్న అధికార భారతీయ జనతాపార్టీ విజయదుందుభి మ్రోగించింది. కేంద్రంలో 2014, 2019 లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపేందుకు గాంధీ ఇతర కుటుంబానికి పార్టీ పగ్గాలు అప్పజెప్పిన రాహుల్ గాంధీ ప్రజల కష్ట, సుఖాలను తెల్సుకునేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పాలిట 'సంజీవిని' అయ్యింది. 12 రాష్ట్రాల్లో 75జిల్లాలు, 2కేంద్రపాలిత ప్రాంతాలు కల్పి 136 రోజుల పాటు కన్యాకుమారి నుండి జమ్మూ, కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్ల ప్రయాణంలో లక్షలాది మంది ప్రజలు, కవులు, కళాకారులు, ప్రజా స్వామ్యవాదులు, సామాజిక కార్యకర్తలు ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొని గళాన్ని వినిపించారు. దాని ప్రభావం కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారత్ జోడో యాత్ర కొనసాగిన జిల్లాల్లో వచ్చిన ఫలితాలు రుజువు చేసాయి. యాత్ర సందర్భంగా రాహుల్ కేంద్రం పై సంధించిన ప్రశ్నలు, ఉక్కిరిబిక్కిరి చేసాయి. ఆయా రాష్ట్రాల అస్తిత్వ సమస్యలు, ప్రతిపాదించిన గుణాత్మక పరిపాలన విధానాలను పూసకుచ్చినట్టు చెప్పడం వల్ల కర్ణాటకలో అధికారంలో ఉన్న బీజేపీ తమ అభ్యర్థులను గెలిపించుకోలేని దుస్థితి వచ్చింది. 2014 లోకసభ ఎన్నికల్లో ముక్త భారత్ పేరుతో హిందుత్వం ఎజెండాగా 282 స్థానాల్లో గెలిచి బొటాబొటి మెజార్టీ సాధించిన భారతీయ జనతా పార్టీ 2019లో తిరిగి గతంలో కంటే ఎక్కువ 303 సీట్లతో అజేయంగా నిలేవ దానికి విపక్షాల ద్వంద వైఖరనే ప్రచారం ఉంది. కేంద్రం లోనూ అధికారం మార్పు కోరుకుంటున్నా దాన్ని అందిపుచ్చుకోవడానికి విపక్షాలు కనుచూపుమేరకు సిద్ధంగా ఉన్నట్టు కన్పించడంలేదు. సొంత ఎజెండాతో ముందుకు సాగడం వల్ల, ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి అపశకునాలు ఎదురవుతున్నాయనే విమర్శ ఉంది.

దేశంలో బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. నాడు ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు




కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి జరుగదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో నమ్మించి అధికారం చేపట్టి రైతులను, యువత గొంతుకోసింది. ఇక కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు తెచ్చిన నల్ల చట్టాలతో వ్యవసాయరంగం ప్రమాదంలో పడనున్నదని నిపుణులు చెప్పినా వెనుకకు తీసుకోలేదు. విపక్షాల అనైక్యత కారణంగా ఎండగట్టలేక పోయారనే భావన అందరిలో దాపురించింది. ఇలా చెప్పుకుంటూ వెళ్తే కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు కూడా అనేకం. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై విపక్షాలు పార్లమెంటులో, వెలుపల గొంతెత్తుతే నిమ్మకు నీరెత్తినట్టు అధికారపార్టీ వ్యవహరించింది. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అంటూ ప్రపంచదేశాలు చెప్పుకుంటాయి కానీ, దేశ పార్లమెంటరీ చరిత్రలో ఎమర్జెన్సీని తలపించే విధంగా 146 మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి ప్రజా వ్యతిరేక బిల్లులను ఆమోదించడం బీజేపీ అప్రజాస్వామిక పాలనకు నిలువెత్తు నిదర్శనం. నియంతృత్వం వల్ల సుదీర్ఘ కాలంగా మిత్రులుగా కొనసాగిన ఉద్దవ్ శివసేన, అకాలీదళ్ దూరమైనాయి. దక్షిణాదిన



...డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
సెల్: 98662 55355

పాగా వేయాలని కలలుకన్న బీజేపీ అధికారంలో ఉన్న కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ ఫలితాలు వాపును చూసి బలుపు అనుకుంటే పొరపాటే. అక్కడ ఫలితాలు అసెంబ్లీకి ఇస్తే పార్లమెంట్ కు అవకాశం ఇవ్వరనేది గత అనేక ఫలితాలు సాక్షాత్కరిస్తున్నాయి. భారత్ జోడో యాత్రకు వచ్చిన ఆదరణ చూసి రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కావాల నే సంకల్పంతో మరోమారు భారత జోడో న్యాయ యాత్ర పేరుతో ఈ నెల 14 మణిపూర్ నుండి మార్చి 30, ముంబాయి వరకు దేశంలో జీఎస్టీ పేరుతో చేస్తున్న దోపిడిని, గ్యాస్,డీజిల్, పెట్రోల్ అధిక ధరల భారాన్ని, సామాన్యులకు జరుగుతున్న అన్యాయాలను చాటి చెప్పేందుకు, దేశ వ్యాప్తంగా, మహిళలపై, దళితులపై, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ న్యాయం కోసం 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల్లో 6,713 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. యాత్ర కొనసాగితే పుట్టగతులు ఉండవని, హ్యాట్రిక్ కొట్టడం మిస్ అవుతామనే భావంతో అడుగడుగునా బీజేపీ ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తున్నది. మణిపూర్ ప్రభుత్వం షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం ఉంటుందనే భయం మోడీని వెంటాడుతున్నది. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి, కేంద్ర, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి భంగం కల్గిస్తూ పాసిస్టు పాలన కొనసాగిస్తున్నా బీజేపీ ని గద్దె దించడానికి భారత్ జోడో న్యాయ యాత్ర దోహదపడుతుందనే నమ్మకం కాంగ్రెస్ క్యేడర్ లోనే కాదు, ప్రజాస్వామ్యవాదులకు ఏర్పడింది. మూడు రాష్ట్రాల్లో గెలుపొందిన బీజేపీ 2024లో 400 సీట్లు కైవసం చేసుకుంటామని చెప్తుతుంది. అయితే ఓటు షేరింగ్ భాజపా కంటే కూడా కాంగ్రెస్ కూ పెరిగిందంటె అతిశయోక్తి కాదు. ఇండియా కూటమిలో తృణమూల్, డీఎంకే సిపిఐ సిపిఎం జన తాదళ్ (యు), ఎస్పీ, ఆప్, ఆర్జేడీ లాంటి తదితర 26 పార్టీలు బీజేపీని ఓడించే క్రమంలో ఒక్కతాటి మీదికి వచ్చాయి. ఇదే అదనుగా దేశంలో నరేంద్ర మోడీని వ్యతిరేకిస్తున్న బలమైన ప్రాంతీయ పార్టీలతో ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుంటే కాంగ్రెస్ కు మేలు చేస్తాయనే భావన ప్రధాని నరేంద్ర మోడీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. కట్ చేస్తే భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టాలన్న ప్రతిపాదన ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెట్టలేదని నితీష్ తీకునాలు తీయడం వెనుక బీజేపీ పాత్ర ఉన్నదనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం...

## అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి




**జయభేరి, ఇల్లందు :**

మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం పి సి 40 సీట్లు, బైపిసి 40సీట్లు అన్ని కులాల వారికి, వచ్చే విద్యా సంవత్సరానికి ఈ నెల 18 నుంచి, ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్ అన్నారు. దరఖాస్తు కి కావలిసిన పత్రాలను నేరుగా కళాశాలకు వచ్చి ఆన్లైన్ చేసుకోవాలని అన్నారు, ఆన్లైన్ కి ఆధార్, ఒక ఫోటో, ఏదైన దృవ పత్రం ఉంటే చాలని 9666286874, 9866401175 పాత ఎంఆర్ఓ ఆఫీస్ పక్కన సాధన కాలేజీ వద్ద సంప్రదించగలరని తెలిపారు.

## కుష్టు రహిత సమాజమే మా లక్ష్యం



**జయభేరి, ఇల్లందు :**

బుధవారం తెలంగాణ రాష్ట్ర బృందం సర్వే కం అసిస్టెంట్ యూనిట్ నల్లకుంట హైదరాబాద్ విఎఫ్ డబ్ల్యూ సి ఇల్లందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొంపేడును సందర్శించి కుష్టు వ్యాధికి సంబంధించి పలు రికార్డులు రిపోర్టులు పరిశీలించారు. ఈ సందర్భంగా డివై.పి ఎం ఓ సకలా రెడ్డి మాట్లాడుతూ.. సిబ్బందికి కుష్టి వ్యాధి పై పూర్తిగా అవగాహన కల్పించారు. మొద్దు బారిన మచ్చలను ప్రాథమికంగా గుర్తించి ఎండిటి చికిత్స అందించినట్లయితే ఎటువంటి దుష్పరిణామాలు తలెత్తవని తద్వారా రోగులకు అంగవైకల్యం రాకుండా కాపాడిన వారవుతామని తెలిపారు. మల్టీ డ్రగ్ తెరపి చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందజేయబడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ఇలాంటి వివక్షత చూపకుండా కుష్టు రహిత సమాజానికై కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, ఏ పిఎంఓ అరుణ, అసిస్టెంట్ పిటిజి బద్రు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కవిత, గన్యా, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్ కుమార్, ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఉచిత మెగా వైద్య శిబిరం

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ జిల్లా, మేడ్చల్ మండలం, గిర్మపూర్ గ్రామం నందు గ్రామ కౌన్సిలర్ వంకటి లావణ్య హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుదవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము



లో ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 110 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 35 మందిని రిపర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ప్రణవ్, మృనాలిని, అవంతిక, విజ్ఞావాసిరెడ్డి, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, శ్రీకాంత్, లక్ష్మికలా పాల్గొనడం జరిగింది.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**జయభేరి, ఉప్పల్ :**



కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ జోనల్ కమిషనర్ పంకజాను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ పంకజాను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జోనల్ కమిషనర్ పంకజాతో మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ మరియు ఎలక్షన్ కారణంగా స్వేవ్యారేజ్ పైప్ లైన్ లు పూర్తి చేసుకున్న, అదేవిధంగా ORR ఫేస్ టు ద్వారా మంచినీటి పైప్ లైన్ పనులు పూర్తయిన చోట ఇంద్ర నగర్, చిల్కానగర్ మజిద్ విది, కుమారి కుంట న్యూ రామ్ నగర్ లో సీసీ రోడ్డు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.

బీరప్ప గడ్డ లైబ్రరీ వెనకాల ప్రాంతంలో ఉన్న బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, సకినాల ప్రసాద్ నేత మొదలగు వారు పాల్గొన్నారు.



## శాలివాహన కుమ్మరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**జయభేరి, కాప్రా :**

ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శాలివాహన కుమ్మరి సంఘం. చర్లపల్లి డివిజన్ శాలివాహన కుమ్మరి సంగం వారు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించటం జరిగింది. 2018లో శాలివాహన కుమ్మరి సంగంకి అలర్ట్మెంట్ అయింది, ఈ సంఘానికి సంబందించి డెవలప్ మెంట్ చేయించాలని వారు ఎమ్మెల్యేని కలిసి సమస్యలను వివరించటం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సానుకూలంగా స్పందించి సంఘానికి సంబందించి అభివృద్ధి కార్యక్రమాలను తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంగం అధ్యక్షులు కె బాలరాజు, సెక్రటరి డి నాధం, కె రాజు, నరేష్, రవి, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, బొడిగా రాజు గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



## బ్యాంకు కాలనీ గార్వేషరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని బ్యాంకు కాలనీలోని దర్గా హజరత్ మదీనా షా RH, హజరత్ అహమద్ షా బాబా RH లో మహమ్మద్ షర్ఫుద్దీన్ గౌస్, జాంగిర్, అబ్బాస్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్యారేజ్ షరీఫ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గార్వే షరీఫ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, దర్గాకు ప్రతి ఒక్కరూ వచ్చి తమా ముక్కులు తీర్చుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో హిందూ ముస్లింలు అందరూ కలిసి సోదర భావంతో మెలుగుతున్నారని, ఇలాగే అందరూ ఒకరికి తో ఒకరు కలిసి మెలిసి ఉండాలని ఆ అల్లాను ప్రార్థించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భద్రద్దీన్, సంయోద్దీన్, తయాబ్, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, ఫోటో బాలు, రామానుజం, గూడూరు రమేష్ గౌడ్, మాస శేఖర్, అజాద్ మాకడూమ్, బాబా, జిలాని, పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.






## సింగరేణి జీ ఎం ఆఫీసు ముందు గుడిసె వాసుల ధర్నా

**జయభేరి, ఇల్లందు :**

మండల పరిధిలో సిఎస్పీ బస్తీ రాజీవ్ నగర్ శివారు ప్రభుత్వ భూమి లో సున్నం రాజయ్య నగర్, దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసెలు వేసుకొని ఐదేళ్ళు గా నివసిస్తున్న పేదలపై సింగరేణి సంస్థ సెక్యూరిటీ సిబ్బంది ఇళ్ళలో పురుషులు లేని టైమ్ లో ఉన్న మహిళ ల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమి అనే పేరు తో రెవెన్యూ, ఫారెస్ట్ భూమి పేరుతో అటవీ శాఖ అధికారులు,మున్సిపల్ స్థలం అని మున్సిపాలిటీ,సింగరేణి స్థలం అని సింగరేణి సంస్థ వారు గుడిసె వాసుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి అబ్దుల్ నబి వాపోయారు. జీ ఎం ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం సింగరేణి సంస్థ వారు త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని,తమ జోలికి రావద్దని సింగరేణి ఎస్ ఓ టు జీ ఎం మల్లయ్య కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆలెటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, హుస్సేన్, కౌసల్య వీరభద్రం, కోటమ్మ సుజాత రాణి సంతోష,మల్లయ్య,రాజు,పాషా, విజయ తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత జయభేరి
jayabheridaily.com



## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు

జయభేరి, ఇల్లందు :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ 16 వార్డులో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బుధవారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కోరం కనకయ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు జానీ , ఖాదర్ , గిన్నారపు జితేందర్ ,మసూద్ , రాజయ్య , శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్ , ఊట్ల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై అప్రమత్తం

జయభేరి, నల్గొండ

పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా ఇండ్లలో దొంగతనాలు ఎక్కువ కావడంతో.. అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ గ్రామాల్లో వెరైటీ ప్రచారం జరుగుతుంది. నల్గొండ జిల్లా పరిధిలోని తిప్పర్తి మండల కేంద్రంలో.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. ఇండ్లలో ఉన్న నగదు, బంగారం భద్రపరుచుకోవాలని.. పని మీద బయటకు వెళ్లిన ఫంక్షన్ లో ఇతర అవసరాల కోసం ఇల్లు విడిచి ఒకటి రెండు రోజులు దూరం వెళ్లిన.. ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నట్లు.. గ్రామ పంచాయితీ ట్రాక్టర్కు మైకు పెట్టి ప్రచారం చేయం అందరిని ఆకట్టుకుంటుంది.

## జాతీయ రహదారిని కమ్మేసిన పొగమంచు

జయభేరి, వరంగల్ :

వరంగల్ హైదరాబాద్ మధ్య జాతీయ రహదారిని పొగమంచు కమ్మేసింది. రహదారి మొత్తం మంచుదుప్పటి కప్పేయడంతో తీవ్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాతి సెలవులు ముగించుకొని తిరుగు ప్రయాణం అయిన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉదయం 8 దాటినా పొగ మంచు తగ్గలేదు. ప్రమాదాలు పెరిగే అవకాశం ఉండడంతో వాహనదారులు హెడ్ లైట్స్ వేసుకొని నెమ్మదిగా వెళ్తున్నారు.

## కాటేదాన్ లో అగ్నిప్రమాదం

జయభేరి, రంగారెడ్డి:

మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే బద్వేల్ నేతాజీ నగర్ లోని ఏషియన్ బ్యారెల్స్ కంపెనీ లో మంటలు చెలరేగాయి. మంటలకు తోడు నల్లటి పొగ దట్టంగా అలుముకుంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బంది తో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు గంటలు శ్రమించి మంటలను ఆర్పి వేసారు. విద్యుత్ ఘాతంతో అగ్నిప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు గుర్తించారు..

## పని చేస్తున్న ఇంటికే కన్నం వేసిన ముఠా అరెస్ట్

జయభేరి, హైదరాబాద్ :

పని చేస్తున్న ఇంటిలో దొంగతనం చేసిన గ్యాంగ్ ను పోలీసులు అరెస్టు చేసారు. కొల్లూరు లోని ముప్పా హోమ్స్ లోని విల్లా నెంబర్ 188 లో ప్రభాకర్ మల్లిక్ పని చేస్తున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో డిసెంబర్ 21వ తేదీన ఇంట్లో ఉన్న కేజీ బంగారం 6 లక్షల 50 వేల నగదుతో పరారు అయ్యాడు. అతనికి సహకరించిన మరో ముగ్గురు నిందితులను మాదాపూర్ జోన్ పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితుడు రెండు నెలల క్రితమే బాధితురాలు సుజాత ఇంట్లో పనికి చేరాడు. నమ్మకంగా పనిచేస్తూ డిసెంబర్ 21న ఇంట్లో ఉన్న బంగారు నగలు, నగదును చోరీ చేసి పారిపోయాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన కొల్లూరు పోలీసులు నలుగురు దొంగలను అరెస్ట్ చేసారు.

## కొనసాగుతున్న నిత్య జనగణమన కార్యక్రమం

జయభేరి, హైదరాబాద్, జనవరి 17

నిత్య జనగణమన కార్యక్రమం నిండుగా కొనసాగుతున్నది. నేటి పతాకావిష్కరణ కార్యక్రమానికి శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్ అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఎగరవేసిన ఆయన అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండా, జాతీయ అభిమానం గురించి ఎన్నో విషయాలు మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు నెలాంటి మధు, వందే ప్రజా శ్రీనివాస్ ఉపేంద్ర ప్రసాద్ దుబె, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి అభ్యర్థిగా సచిన్ ను ప్రకటించాలి

జయభేరి, హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస సచిన్ నేతను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎస్సీ యువశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నిట్టూరి రవి మాదిగ ఓయూలో ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా సచిన్ నేత నిలుస్తున్నారు. కరోనా మహమ్మారితో దేశం అతలాకుతలమవుతుంటే కరోనాను లెక్కచేయకుండా నిరుపేద ప్రజలకు తన వంతుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కొంతమంది యువత చెడు అలవాట్లకు బానిసలు అవుతూ చెడు మార్గంలో వెళ్తుంటే వారిని సచిన్ తన మాటలతో మార్చి మంచి మార్గంలో కి తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాంటి ప్రజానేతకు పెద్దపెల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సచిన్ నేత కు అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తారని రవి మాదిగ ధీమా వ్యక్తం చేశారు.

# టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

- మోటారు రంగకార్మికులపై 106/2 హిట్ డ్రైవ్ చట్టాన్ని వెంటనే రద్దు చెయాలి
- కేఓసి లో విధులు బహిష్కరించి నిరసనలో పాల్గొన్న బొగ్గు టిప్పర్ డ్రైవర్లు
- తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ టి పి ఎ ఎం డబ్ల్యు యూ

జయభేరి, ఇల్లందు :

ఐఎఫ్టియు ఆధ్వర్యంలోకెంద్రప్రభుత్వం మోటారు రంగ కార్మికులపై నూతనంగా తీసుకవచ్చిన 106/2 హిట్ అండ్ డ్రైవ్ సెక్షన్ రద్దుచెయాలని, కోరుతూ టేకులపల్లి లోని సేవాలాల్ గుడి వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి పై సెంటర్ నుండి బోడ్ సెంటర్ మీదుగాతహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించారు అనంతరం ఐ ఎఫ్ టి యూ జిల్లా నాయకులు జరుపుల సుందర్ అధ్యక్ష జరిగినసభలోసంఘం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న ఐ ఎఫ్ టి యూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,సిపిఐ ఎంఎల్ ప్రజాపందా టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మచారి పాల్గొని మాట్లడుతు బుధవారం కేఓసి నుండి ఇల్లందు కొత్తగూడెం డంపింగ్ టిప్పర్లు బిపిఎల్ తిరిగే టిప్పర్ల డ్రైవర్లువిధులు బహిష్కరించి ఈ నిరసనల్లో పాల్గొనడం అందుకు ఓనర్లు సహకరించడం అభినందనీయమైన విషయం




అన్నారు మోటారు రంగంపై ఆధార పడి జీవిస్తున్న లక్షలాది మంది డ్రైవర్ లను కుట్రలోభాగమే ఇప్పటికే చెయని నేరాలకు , డ్రైవర్లను దోషులుగా చేసి పో లీసులు,ఆర్ టి ఓ అధికారులు, డ్రైవర్లపై కేసులు, బనాయించి, శిక్షలువెస్తు రవాణచేసే డ్రైవర్లకు డ్రైవర్లపై దాడులు జరుగుతున్న కెంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్టంప్రకారం ప్రమాదం జరిగినడ్రైవరుకు రక్షణకల్పించకుండా నూతన చట్టాల పెరుతొ, శిక్షలు విధించడం చాల దుర్మార్గం మైనదిగా ఆవేదన, చెందారు మరొపక్క కెంద్రం ప్రభుత్వం తీసుకవచ్చిన 106/2 హిట్ డ్రైవ్, చట్టంగురించి సంబందించిన రవాణా అధికారులుడ్రైవర్లకు అవగాహనకల్పించ కుండ మరొపక్కచట్టం రద్దుకై,దేశవ్యాప్తంగా డ్రైవర్లు, అందొళనలు, నిరసనలు జరుగుతున్నాయి అక్కడక్కడ కొంతమంది ఈ అందొళనలు పెరుతొ భౌతిక దాడులు వాహనాలు ధ్వంసం లాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి.

సొషల్ మీడియాలో ఊరు పెరులేని సంఘాలపెరుతొ, బంద్ పెరుతొ ప్రకటనలు హల్ చల్ చెస్తున్నా యి, కొన్ని లారీ యాజమాన్యం సంఘాలు, మాత్రం ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదపడింది, డ్రైవర్లు అందొళనలు చెందకుండా ధైర్యంగా డ్యూటిలు,చెయ్యండి అంటున్నారు, ఇందులొ ఎదినిజం, ఏది నకిలి అర్దంకాక డ్రైవర్లు అందొనచెందుతున్నారు ఇప్పటికైన 106/2 హిట్, డ్రైవ్ సెక్షన్ రద్దుకై లారీయాజమాన సంఘాలు, కెంద్రం రాష్ట్ర రవాణా యంత్రంగా బాధ్యతగా స్పందించాలని, లెనియెడల, అన్నిరకాల మోటారు రంగ కార్మీకలను ఐక్యం చెసి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి పార్టీ మండల నాయకులు పంతులు బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు లకావత్ నరేష్ కుంజ వీరభద్రం మదర్ కోటేష్ రఘు చింటూ రాజేష్ రవీందర్ రామ్ కోటి చంటి జోగ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బురదజల్లుడు మానుకోవాలి

- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

జయభేరి, కరీంనగర్:

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్చుతారని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలబోతుంది అని హెచ్చరిక చేయడం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేద్దాం అని మాట్లాడడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ఇంట్లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ కు లేదని, 39 మంది ఎమ్మెల్యేలు, శాసనమండలిలో మెజారిటీ సభ్యులతో బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని అన్నారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలు సరికాదని..బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు



యాసంగి నుంచి క్వింటాలు కు₹ 500, రైతుభరోసా పథకం ద్వారా ₹ 15000లు,, కళ్యాణలక్ష్మి ద్వారా ₹ లక్షతో పాటు తులం బంగారం, 2లక్షల రుణమాఫీ వంటి హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని పేర్కొన్నారు.

వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్న కాంగ్రెస్ హామీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ల సాయం చేస్తామన్నారు.200ల యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ చేస్తామన్నారు. కరెంటు బిల్లు కాంగ్రెస్ పార్టీ,సోనియాగాంధీ కడతారని స్వయానా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో మాట్లాడినారని పేర్కొన్నారు.ప్రజలారా జాగ్రత్తగా ఉండండి. 14ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెచ్చుకోవడం జరిగిందని..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 24 గంటల విద్యుత్, బీడుభూములకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని,మిషన్ కాకతీయ ద్వారా 44వేల చెరువులు మరమ్మతులు చెశామని తెలిపారు.ధాన్యం ఉత్పత్తి లో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు.

ప్రభుత్వం వంద రోజుల్లో 200 యూనిట్ల కరెంటు, తులం బంగారం, మహాలక్ష్మి ద్వారా 2500,ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం₹ 5లక్షల సాయం వంటి హామీలు నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాటం తప్పకుండా చేస్తోందన్నారు.కాంగ్రెస్ పై ప్రజలు ఎన్నో ఆశలతో ఓట్లు వేశారు..ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్
- 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కు దరఖాస్తుల ఆహ్వానం

జయభేరి, పెద్దపల్లి :

ఫిబ్రవరి 6 లోపు మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీ, టిఎంఆర్ఈఐఎస్, హైదరాబాద్ ఆదేశాల ప్రకారం, 2024, 25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడం కొరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని 3 మైనారిటీ పాఠశాలల్లో 5వ తరగతిలో రామగుండం మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, బీసీ 10, ఎస్సీ 5, ఎస్టీ3, ఓసీ2 కలిపి మొత్తం 80 సీట్లకు, పెద్దపల్లి/మంథని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు 30 సీట్లు, బీసీ 5, ఎస్సీ2, ఎస్టీ2, ఓసీ1 కలిపి మొత్తం 40 సీట్లకు, వీటికి అదనంగా 6,7,8 తరగతులలో



మిగిలిన సీట్లకు అలాగే రామగుండం/మంథని మైనారిటీ బాలుర/బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి కోర్సులకు, పెద్దపల్లి మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఈసి, సిఈసి కోర్సులకు (ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్సిలు మాత్రమే) ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎలాంటి ఫీజు లేకుండానే ఫిబ్రవరి 6 లోపు ఆన్ లైన్ లో www.tmreis.telangana. gov.in వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ అవసరం మేరకు , సెల్ నంబరు,నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ - 7331170848, పెద్దపల్లి గర్ల్స కాలేజీ - 9603313883, రామగుండం బాలుర స్కూల్-7331170845,రామగుండం బాలుర కాలేజీ - 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ 7995057944 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు.



## ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జయభేరి, ఇల్లందు కొత్తగూడెం :

బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు అధికారులను పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో నిరంతరం పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు.

## మంచి మనిషిని కోల్పోయాం.. ఎస్బిఐ సుదిమల్ల



జయభేరి, ఇల్లందు :

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ బి ఐ బ్యాంకులో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి బోశాల రమేష్ సంతాప సభను బుధవారం ఆయన స్వగృహం ఇల్లందులపాడులో ఏర్పాటు చేశారు ఈ సభలో రమేష్ చేసిన సేవలను గుర్తుచేసుకొని బ్యాంకు కు వచ్చే ఖాతాదారులతో ఎంతో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అని సిబ్బంది కొనియాడారు ఈ సభలో సుదిమల్ల ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ దాసరి రోహిత్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి రవిచంద్ర, సీనియర్ అసోసియేట్ రఘు, సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలేరు లో మంత్రి పర్యటన

జయభేరి, ఖమ్మం

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు.నియోజకవర్గంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మంత్రి పరామర్శించారు. అనంతరం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రైతులు తమ పంటలకు సాగునీరు కావాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వారితో మాట్లాడిన ఆయన ఎప్పుడెప్పుడు నీరు కావాలో చెపితే అధికారుల తో మాట్లాడి నీరు ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు

జయభేరి, భైంసా

భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన గుమ్మల ద్రుపద బాయి నివాసం ఉంటున్న ఇంట్లో ఇటీవల సిలిండర్ పేలి మృతి చెందింది. ఇళ్ళు పూర్తిగా దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ వారి కుటుంబాన్ని ఆపదలో ఆపద్బాంధవుడిగా ఆదుకున్నారు. ఉండడానికి ఇళ్ళు లేక, తీవ్రమైన పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబాన్ని స్వంత ఖర్చులతో కొత్త ఇంటిని నిర్మించి ఇచ్చారు. గత కొన్ని రోజులుగా ఆ కుటుంబం గ్రామంలోని ఓ సంఘం భవనంలో కాలం వెల్లదిస్తున్నారు. బుధవారం మోహన్ రావు పటేల్ నిర్మించి ఇచ్చిన ఇంట్లో రేకుల షెడ్డులో వెళ్లారు. ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ నిత్య అవసర సరుకులు అందచేశారు. దింతో కుటుంబ సభ్యులు ఏడుస్తూ పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఎవరికి అపద వచ్చిన వెంటనే స్పందించి తగిన సహాయం చేయడం జరిగింది.

## నైతిక విలువలు లేని జోగు రామన్న

జయభేరి, అదిలాబాద్

జోగు రామన్న వ్యాఖ్యలపై డిసిసిబి చైర్మన్ అడ్డి పూజా రెడ్డి ధ్వజమెత్తారు. నైతిక విలువలు లేని రాజకీయ నాయకుడు మాజీ మంత్రి జోగు రామన్న అని డిసిసిబి చైర్మన్ వడ్డీ పూజా రెడ్డి అన్నారు, బుధవారము అదిలాబాదులోని కె ఎస్ ఆర్ క్యాంపులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు, మాజీ మంత్రి జోగు రామన్న తనపై చేసిన వ్యాఖ్యలను డిసిసిబి చైర్మన్ తీవ్ర స్థాయిలో ఖండించారు, పదవి పోయిన జోగు రామన్న పిచ్చోని తీరుగా మాట్లాడుతున్నారన్నారు.

## బాలుడి మృతి

జయభేరి, మేడ్చల్:

మేడ్చెల్ జిల్లా చర్లపల్లిలో అద్దెకు ఉంటున్న బీహార్ నుండి 5 నెలల బతుకు దెరువు కోసం వచ్చిన ప్రదీప్ రునా కుమారుడు ప్రిన్స్ (8) చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నాడు. నిన్న సోమవారం మద్యాహ్నం నుండి కనిపించకపోవడంతో అతని కుటుంబసభ్యులు చర్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. తరువాత చర్లపల్లి నుండి రైల్వే స్టేషన్ కు వెళుతుండగా కనకదుర్గ వైన్స్ ఎదురుగా చెట్ల మధ్యన ప్రిన్స్ మృతదేహాన్ని కొద్దిసేపటి క్రితం పోలీసులు కనుగొన్నారు.గాలి పటం కోసం వెళ్లి ఏమైనా గోడపై నుండి కింద పడి మృతి చెంది ఉండొచ్చు అని పోలీసులు అనుమానిస్తున్నారు..పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ హాస్పటల్ కి తరలించారు.



## ప్రేమలోని కొత్త కోణం..

కార్తీక్‌రాజు, మోక్ష, షెర్రీ అగర్వాల్ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ఐ హేట్ యు'. అంజి రామ్ దర్శకుడు. శ్రీగాయత్రి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగరాజ్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. దర్శకుడు మాట్లాడుతూ 'లవ్ సైకాలజీని ఆవిష్కరిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రేమలోని కొత్త కోణాన్ని తెలియజేస్తుంది. ప్రేమకథా చిత్రాల్లో సరికొత్త పంథాలో తెరకెక్కించాం. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.మురళీమోహన్ రెడ్డి, సంగీతం: సాకార్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అంజి రామ్.



## అతని నటన అద్భుతం.. దీపికా పదుకోన్ ఫిదా

గతంలో ఎప్పుడూ చూడని పర్‌ఫార్మెన్స్‌తో 'ఫైటర్' సినిమాలో మెప్పించింది బాలీవుడ్ భామ దీపికా పదుకోన్. హృతిక్‌రోషన్‌తో కలిసి నటించిన ఈ చిత్రంలో తనలోని విభిన్న నటీమణిని ఆవిష్కరించినందుకు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్‌పై గతంలో ఈ హాట్‌గాళ్ ఓ రేంజ్‌లో ప్రశంసల వర్షం కురిపించింది. ఆయన ఆలోచనా విధానం అద్భుతం అంటూ కొనియాడింది. అతను సృష్టించిన పాత్రలు ఆడియన్స్ హృదయాల్లో స్టిక్కర్లలా అతుక్కుపోతాయ్.. వాటిని పీక్కోవాలంటే రెండుమూడు రోజులైనా పడుతుంది' అంటూ తెగ పొగిడేసింది. రషెస్ చూస్తున్నప్పుడే గూజ్‌బంప్స్ వచ్చాయి. హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి' కలిగిందని చెప్పుకొచ్చింది కూడా. తన మనసుకు హత్తుకునే యాక్టింగ్, డైరెక్షన్, పాత్రల చిత్రీకరణపై తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పే ఈ బాలీవుడ్ భామ తాజాగా ఓ అమెరికన్ నటుడి ప్రదర్శనకు ఫిదా అయింది. అమెరికన్ నటుడు బ్రాడ్లీ కూపర్ 'మాస్ట్రో' చిత్రంలో లియోనార్డ్ బెర్న్‌స్టెయిన్ పాత్ర పోషించిన విషయం విదితమే. ఈ పాత్రలో ఆయన పర్‌ఫార్మెన్స్ అద్భుతమంటూ దీపికా ప్రశంసల వర్షం కురిపించింది. ఇది గొప్ప ప్రదర్శనల్లో ఒకటిగా ఆమె అభివర్ణించింది. ఇదే విషయాన్ని తన అభిమానులతో పంచుకునేందుకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'మాస్ట్రో' చిత్రంలోని క్లిప్‌ను షేర్ చేసింది ఈ బాలీవుడ్ స్టార్.

## సంపాదన మొత్తం పెట్టుబడులకే..

కన్నడ కస్తూరి రష్మిక మందన్న తన సంపాదనలో రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందని తెలిసింది. దక్షిణాదితో పాటు హిందీ చిత్రసీమలో కూడా ఈ భామ తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ముఖ్యంగా 'పుష్ప'..ఇటీవల విడుదలైన 'యానిమల్' చిత్రాలు జాతీయ స్థాయిలో ఆమె స్థానాన్ని సుస్థిరం చేశాయి. ఈ నేపథ్యంలో ఈ భామ ఒక్కో సినిమాకు నాలుగు కోట్ల వరకు రెమ్యునరేషన్‌ను అందుకుంటున్నదని సమాచారం. సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల ద్వారా ఈ అమ్మడు భారీ మొత్తంతో ఆర్జిస్తున్నది. బెంగళూరులో రష్మిక కొనుగోలు చేసిన బంగ్లా దాదాపు 10కోట్ల విలువ ఉంటుందని తెలిసింది. అలాగే ముంబయిలో ఓ విలాసవంతమైన అపార్ట్‌మెంట్ ఇటీవలే ఖరీదు చేసిందని సమాచారం. వీటితో పాటు గోవా, కూర్గ్, హైదరాబాద్‌లో పలు అపార్ట్‌మెంట్‌లను రష్మిక కొనుగోలు చేసిందని చెబుతున్నారు. వ్యాపారం నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడంతో రష్మిక మందన్న పెట్టుబడుల విషయంలో తెలివిగా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.





## ఆ డిప్రెషన్ నిజమే.. ఇలియానా డిసౌజా మనసులో మాట

కారణాలు ఏమైతేనేం.. ప్రసవానంతర డిప్రెషన్‌పై చర్చ తక్కువగానే జరిగింది. ఇప్పుడిప్పుడే మహిళలు గొంతెత్తుతున్నారు. మనసు విప్పుతున్నారు. ఆ జాబితాలో తాజాగా చేరారు.. నటి ఇలియానా డిసౌజా. గత ఏడాది తను పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ఆ తర్వాత కొంతకాలం ప్రసవానంతర డిప్రెషన్‌లోకి వెళ్లిపోయారు. ఆ చేదు అనుభవాల్ని పంచుకుంటూ.. 'అదో సంక్షోభ సమయం. ఎవరూ మనల్ని మానసికంగా సిద్ధం చేయరు. మనకు మనమే రక్షణ కవచం నిర్మించుకోవాలి. అన్నిసార్లూ అది సాధ్యం కాకపోవచ్చు. నా విషయంలోనూ అలానే జరిగింది. అకారణ దుఃఖం పొంగుకొచ్చేది. ఆ సమయంలో మా అమ్మ అండగా నిలబడింది. వైద్యుల బృందం సాయపడింది. అన్నట్టు మా బాబు పేరు చెప్పనేలేదు కదూ.. కోవా ఫీనిక్స్ డోలాన్. ఈ ఏడాది తనకే అంకితం. కొన్ని సినిమాలు అంగీకరించే ఆలోచన ఉంది. మా బుజ్జి బాబును కూడా షూటింగ్‌కు తీసుకెళ్తాను. గ్యాప్‌లో ఆడుకోవచ్చు. స్త్రీకి మాతృత్వం ఎంత ముఖ్యమో, కెరీర్ కూడా అంతే ప్రధానం' అంటారామె..

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com